Adfactors Public Relations
Knowledge-driven communications

**PUBLICATION NAME** : Sakshi
**CITY WHERE IT APPEARED** : HYDERABAD
**DATE** : 06/04/10
**SUBJECT** : MSN Labs.
**PAGE NO** : 13.

# రాష్ట్రం కోసం అభివృద్ధి అజెండా

## ఫ్యాప్సీ సభలో సీఎం ఆకాంక్ష

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వచ్చే పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆధునికంగా తీర్చిదిద్దే అభివృద్ధి అజెండాను రూపొందించడం తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి కె.రోశయ్య అన్నారు. ఫ్యాప్సీలో జరిగిన 92వ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అభివృద్ధి అజెండా రూపకల్పనలో అందరి సహకారం కావాలని కోరారు. రాష్ట్రంలో వార్షిక వృద్ధి రేటు 12% మించాలని చెప్పారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం, పరిశ్రమలు సంయుక్తంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్ర పారిశ్రామిక విధానం (2010–15)రూపకల్పనలో ఈ రంగాలకు చెందిన సంఘాల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించనున్నట్లు తెలిపారు. పలు ప్రభుత్వ విభాగాలతో ఫ్యాప్సీ కలిసి పని చేస్తోందనీ, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తోందనీ పేర్కొన్నారు. మన రాష్ట్రం సీడ్ (విత్తన) హబ్‌గా గుర్తింపు పొందిందని రోశయ్య అన్నారు. పారిశ్రామిక విధానంపై ఫ్యాప్సీ సలహాలు, సూచనలతో రూపొందించిన ప్రతిని సీఎం ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఫ్యాప్సీ అధ్యక్షుడు కె.హరీశ్‌చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి హబ్‌గా రాష్ట్రం నిలవనుందన్నారు.



హైదరాబాద్‌లో సోమవారం ఫ్యాప్సీ అవార్డులు ప్రదానం చేస్తున్న సీఎం రోశయ్య

### అవార్డుల విజేతలు వీరే...

ఆర్.ఎల్.నరసింహారావు (సౌభాగ్య అమినో ఇన్‌పుట్స్, హైదరాబాద్), కె.సి.జైన్(కేశోరాం సిమెంట్), డాక్టర్ ఎమ్.ఎస్.ఎన్.రెడ్డి(ఎమ్ఎస్ఎన్ ల్యాబొరేటరీస్), ఎమ్.ఎస్.రాజు (ఇన్‌ఫ్రానిక్స్ సిస్టమ్స్, హైదరాబాద్), విక్రమ్ ప్రసాద్(నవభారత్ వెంచర్స్), ఎస్.ఎ.హుస్సేన్(బయో కెమికల్, సింథెటిక్ ప్రొడక్ట్స్, హైదరాబాద్), అరుణ్ కుమార్ మిశ్రా(టాటా ప్రాజెక్ట్స్, సికింద్రాబాద్), ఆర్.శివకుమార్(జెటాటిక్ ఇండస్ట్రీస్, హైదరాబాద్), కె.ఆర్.కె.రెడ్డి(శ్రీ బయోటెక్ ల్యాబొరేటరీస్), సుబ్రహ్మణ్యం (పూల్ల కెమికల్స్, హైదరాబాద్), డాక్టర్ జి.వి.కె.రావు (ప్రగతి గ్రీన్ మీడోస్, రిసార్ట్స్), ఐఐసీటీ సైంటిస్ట్ ఎస్.చంద్రశేఖర్ తరఫున భారతి, ఆర్తి పటేల్ (ఐకన్ యాక్సెసరీస్, హైదరాబాద్), గూడూరి నలినేశ్ బాబు (గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్, విజయనగరం), మారుతీ శంకర్ (సెవెన్ సీస్ టెక్నాలజీస్), డాక్టర్ శ్రీరామ మూర్తి (వెంకటేశ్వర ఆయుర్వేద నిలయం, చింతలూరు)